


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




గర్భిణిపై వైసీపీ మూకల దాడి అమానుషం

- మంగళగిరిలో లోకేష్ 6

## స్ట్రాంగ్‌రూమ్ వద్ద పార్టీలా?

- నిబంధనలు ఉల్లంఘించిన సీఎం సెక్యూరిటీ సిబ్బంది
- ఎస్పీ అత్తాడ బాపూజీపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి
- సీఈఓకు చంద్రబాబు ఫిర్యాదు

అమరావతి(చైతన్యరథం): నాగార్జున యూనివర్సిటీలోని స్ట్రాంగ్‌రూమ్ వద్ద సీఎం సెక్యూరిటీ సిబ్బంది సంబరాలు (పార్టీ) చేసుకోవడాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రంగా



తప్పుబట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ)కి చంద్రబాబు ఫిర్యాదు చేశారు. సీఎం సెక్యూరిటీ సిబ్బంది నాగార్జున యూనివర్సిటీలోని స్ట్రాంగ్‌రూమ్ వద్ద ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి 'సిద్ధం' పోస్టర్‌తో, అధికార వైసీపీ డీజే పాటలతో పార్టీ చేసుకున్నారని సీఈఓకు ఇచ్చిన ఫిర్యాదులో చంద్రబాబు పేర్కొన్నారు. ఈ పార్టీలో 450 మందికిపైగా పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ పార్టీ నిర్వహించిన సీఎం సెక్యూరిటీ గ్రూప్ ఎస్పీ అత్తాడ బాపూజీ పై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.

# హింసపై ఈసీ సీరియస్

## సీఎస్, డీజీపీ హాజరీకి ఆదేశం

- భద్రతా వైఫల్యంపై ఈసీ సంధించిన మూడు ప్రశ్నలు
- అల్లర్లు నియంత్రించడంలో ఎందుకు విఫలమయ్యారు?
- ముందస్తు చర్యలు తీసుకోకపోవడానికి బాధ్యులెవరు?




2





- భద్రతా చర్యల్లో ఎలాంటి ప్రణాళిక అమలుచేశారు?
- సీఈసీకి ఏపీ స్పెషల్ అబ్జర్వర్ రామ్మోహన్ మిశ్రా నివేదిక
- నేడు ఈసీముందు హాజరుకానున్న జవహర్, హరీష్‌కుమార్

# 81.86 శాతం రికార్డు పోలింగ్

- గత ఎన్నికల కంటే 2.1 శాతం పెరుగుదల
- ఫలితాలను ప్రభావితం చేస్తుందంటున్న నిపుణులు
- ఈ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక పోలింగ్
- 117 నియోజకవర్గాల్లో గత ఎన్నికల కంటే 10 వేలకుపైగా ఓటింగ్
- భీమిలిలో అత్యధికంగా 50,120 అదనపు ఓటింగ్
- 117 నియోజకవర్గాల్లో 80 శాతం పైన పోలింగ్
- ప్రభుత్వ వ్యతిరేకతను వెల్లడించిన పోలింగ్ సరళి
- పట్టణాల్లోనూ పెరిగిన ఓటింగ్

- వివరాలు 3 పేజీలో..

డిపాజిట్లు కూడా రావనే ఫ్రస్టేషన్‌తో

## పేట్రేగుతున్న వైసీపీ నేతలు



- టీడీపీ నేతలు, సానుభూతిపరులపై దాడులు దుర్మార్గం
- ప్రజలంతా ఏకమై జగన్‌రెడ్డి రౌడీ రాజ్యానికి ముగింపు పలికారు
- ఓటమి ఖాయమని తెలిసి వైసీపీ మూకల దాడులు, దౌర్జన్యాలు
- ఇంతకింతా వడ్డీతో సహా చెల్లిస్తామన్న అచ్చెన్నాయుడు

- వివరాలు 3 పేజీలో..

# నివురుగప్పిన నిప్పులా పల్నాడు!

- మూడు సెగ్మెంట్లలో కొనసాగుతున్న ఉద్రిక్తత
- మాచర్లలో భారీ పోలీస్ బలగాల మోహరింపు
- కొనసాగుతున్న వైకాపా ఎమ్మెల్యేల హౌస్ అరెస్ట్
- కీలక ప్రాంతాల్లో సెక్షన్ 144 కొనసాగింపు
- తాడిపత్రిలోనూ ఉద్రిక్తత.. పోలీస్ లాఠీచార్జి
- డీఎస్పీ ఓవరాక్షన్‌తో దివ్యాంగుడికి గాయాలు
- వేరే ప్రాంతానికి ఎమ్మెల్యే పెద్దారెడ్డి తరలింపు
- అస్వస్థతతో కిమ్స్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే జేసీ
- పులివర్తి కేసు: పోలీస్ అదుపులో ఆరుగురు
- పోలీస్ నిర్లక్ష్యంపై ఆందోళనకు దిగిన పులివర్తి భార్య
- కొనసాగుతున్న వైసీపీ మూకల కవ్వింపులు

4



## చంద్రగిరి ఉప ఎన్నికకు కుట్ర

నన్ను టార్గెట్ చేయడం వెనుక లక్ష్యమదే: పులివర్తి

4



ఓటమి అక్కసుతోనే..

## వైసీపీ హింస

చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు ఎన్డీఏ నేతల ఫిర్యాదు

- వివరాలు 5 పేజీలో..

ఆ రూ. 38 వేల కోట్లు

## ఏమయ్యాయి?

- అప్పుల ద్వారా 24 వేల కోట్లు
- బటన్ నొక్కినా పడని డబ్బులు రూ. 14 వేల కోట్లు
- ఇప్పటికీ లబ్ధిదారులకు చెల్లించని డబ్బులు
- సొంత కాంట్రాక్టర్లకు విడుదల చేసేందుకు కుట్ర
- టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్

- వివరాలు 3 పేజీలో..

## సజ్జల మాటల్లో ఓటమి భయం, నిస్పృహ

- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఎద్దేవా

- వివరాలు 7 పేజీలో..

చైతన్యరథం

# 81.86 శాతం రికార్డు పోలింగ్

- గత ఎన్నికల కంటే 2.1 శాతం పెరుగుదల
- ఫలితాలను ప్రభావితం చేస్తుందంటున్న నిపుణులు
- ఈ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక పోలింగ్
- 117 నియోజకవర్గాల్లో గత ఎన్నికల కంటే 10 వేలకుపై ఓటింగ్
- భీమిలిలో అత్యధికంగా 50,120 అదనపు ఓటింగ్
- 117 నియోజకవర్గాల్లో 80 శాతం పైన పోలింగ్
- ప్రభుత్వ వ్యతిరేకతను వెల్లడించిన పోలింగ్ సరళి
- పట్టణాల్లోనూ పెరిగిన ఓటింగ్

అమరావతి, చైతన్యరథం: రాష్ట్రంలో సోమవారం నాడు జరిగిన పోలింగ్‌లో రికార్డు స్థాయిలో 81.86 శాతం ఓటింగ్ నమోదయ్యింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలోనూ ఇదే అత్యధిక పోలింగ్. 2024 సాధారణ ఎన్నికల్లో ఇప్పటి వరకు నాలుగు దశల్లో జరిగిన పోలింగ్‌లోనూ దేశంలోనే అత్యధిక పోలింగ్ ఆంధ్రప్రదేశ్‌లో నమోదయ్యింది. ఐదేళ్ల జగన్‌రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడేందుకు ఓటర్లు వెల్లువలా వచ్చి ఓటేశారు. 2019 ఎన్నికలతో 79.7 శాతం ఓటింగ్ నమోదవ్వగా ఈసారి ఎన్నికల్లో దానికి మించి 2.1 శాతం అదనంగా పోలింగ్ జరిగింది. అదే 2014 ఏడాదిలో 78.4 శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి ఈవీఎంల ద్వారా 80.66శాతం పోలింగ్ నమోదవ్వంగా పోస్టల్ బ్యాలెట్ల ద్వారా మరో 1.2 శాతం ఓటింగ్ జరిగిందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఈసారి పట్టణ ప్రాంతాల్లోనూ ఓటింగ్ పెరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో 2.6 లక్షల పోస్టల్ బ్యాలెట్లు పోలవ్వగా ఈ ఎన్నికల్లో 4.97 లక్షలకు పెరిగాయి. ఇంత భారీస్థాయిలో జరిగిన ఓటింగ్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తుందని, ప్రభుత్వ వ్యతిరేకతను ఈ పోలింగ్ సరళి వెల్లడించిందని నిపుణులు అంటున్నారు.

### గత ఎన్నికల కంటే భారీ పెరిగిన ఓటింగ్

రెండు, మూడు నియోజకవర్గాలు తప్ప దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ గత ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో భారీగా ఓటింగ్ పెరిగింది. ఓటర్లు భారీగా పోటెత్తడంతో 117 నియోజక వర్గాల్లో 10 వేల కన్నా ఎక్కువ అదనపు ఓటింగ్ జరిగింది. ఇందులో పది నుండి 15 వేల మధ్య 69 నియోజకవర్గాలు ఉండగా 15 వేల నుండి 20 వేల మధ్య 25 నియోజకవర్గాల్లో ఓటింగ్ పెరిగింది. 11 నియోజకవర్గాల్లో 20 నుండి 25 వేల మధ్య ఓటింగ్ పెరిగింది. ఇక 30 వేల నుండి 35 వేల మధ్య మూడు నియోజకవర్గాల్లో గాజువాక, అనకాపల్లి, పాణ్యం నియోజకవర్గాల్లో అదనపు ఓటింగ్ జరిగింది. భీమిలీలో అత్యధికంగా 50,120 అదనపు ఓట్లు పోలయ్యాయి. ఇన్ని నియోజకవర్గాల్లో ఇంత భారీ స్థాయిలో అదనపు ఓటింగ్ నమోదవ్వడం బహుశా ఇదే మొదటిసారి.

### 2019తో పోల్చుకుంటే పెరిగిన అదనపు ఓట్లు

| ఓట్ల రేంజ్ | సీట్ల సంఖ్య |
|---|---|
| 0-5000 | 8 |
| 5000-10000 | 48 |
| 10000-15000 | 69 |
| 15000-20000 | 25 |
| 20000-25000 | 11 |
| 25000-30000 | 8 |
| 30000-35000 | 3 |
| 50000పైన | 1 |

### ప్రాంతాల వారీగా ఓటింగ్ పెరుగుదల

ప్రాంతాల వారీగా చూస్తే రాయలసీమలో అత్యధిక నియోజకవర్గాల్లో గత ఎన్నికలకంటే అధికంగాపోలింగ్ జరిగింది. ఈప్రాంతంలో ఉన్న 52నియోజక వర్గాలకు గాను 42 నియోజకవర్గాల్లో 10 వేలకు పైగా అదనపు ఓటింగ్ జరిగింది. అదే 34 సీట్లు ఉన్న ఉత్తరాంధ్రలో 15 నియోజకవర్గాల్లో 10 వేల కన్నా అదనంగా పోలింగ్ నమోదయ్యింది. మిగి లిన కోస్తాంధ్రలో 89 నియోజకవర్గాలకు గాను 60 నియోజకవర్గాల్లో 10 వేల కన్నా అదనపు ఓటింగ్ నమోదయ్యింది.

### 117 నియోజకవర్గాల్లో 80 శాతంపైన పోలింగ్

రాష్ట్రంలో సగటున దాదాపు 82 శాతం పోలింగ్ నమోదవ్వంగా 57 నియోజకవర్గాల్లో 85శాతం పైగా ఓటింగ్ జరిగింది. గత ఎన్నికల సగటు ఓటింగ్ శాతం 79 శాతం కగా ఈ ఎన్నికల్లో 117 నియోజకవర్గాల్లో 80 శాతం పైన ఓటింగ్ నమోదయ్యింది. 80 నుండి 85 శాతం మధ్య పోలింగ్ 60 నియోజక వర్గాల్లో జరిగింది. 75 నుండి 80శాతం పోలింగ్ 26 నియోజకవర్గాల్లో జరిగింది. అత్యధికంగా దర్శి నియోజక వర్గంలో 90.91 శాతం నమోదవ్వగా అత్యల్పంగా తిరుపతిలో 63.32శాతం నమోదయ్యింది. పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఒంగోలులో అత్యధికంగా 87.06 శాతం ఓటింగ్ నమోదవ్వగా వైజాగ్‌లో అత్యల్పంగా 71.11 శాతం నమోదయ్యింది. అయితే వైజాగ్‌లో గత ఎన్నికల్లో పోల్చుకుంటే నాలుగు శాతం అదనంగా ఓటింగ్ జరిగింది.

### అసెంబ్లీ నియోజకవర్గాల

| ఓటింగ్ శాతం | సీట్ల సంఖ్య |
|---|---|
| 60 నుండి 65 శాతం | 5 |
| 65 నుండి 70 శాతం | 12 |
| 70 నుండి 75 శాతం | 15 |
| 75 నుండి 80 శాతం | 26 |
| 80 నుండి 85 శాతం | 60 |
| 85 నుండి 90 శాతం | 57 |

### రీపోలింగ్ అవసరం లేదు: ఎంకే మీనా

కొన్ని చెదురుమొదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎం.కె.మీనా తెలిపారు. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత ఎక్కడా కూడా రీపోలింగ్ అవసరం లేదని నిర్ణయించినట్లు చెప్పారు. ఎన్నికల అనంతరం చెలరేగిన హింసపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్‌గా ఉందని, డీజీపీ వెంటనే స్పందించి సమస్యాత్మక ప్రాంతాలకు బలగాలను తరలించి పరిస్థితిని అదుపులోకి తెచ్చినట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఓటింగ్ శాతం వెల్లడించడానికి అధిక సమయం తీసుకున్నట్లు చెప్పారు. ఉదయం నుండే బారులు తీరిన ఓటర్లు సాయంత్రం వరకు కూడా వస్తూనే ఉన్నారని, 3,500 కేంద్రాల్లో ఆరు గంటల తర్వాత కూడా ఓటింగ్ జరిగిందని తెలిపారు. చివరిగా తెల్లవారుజాము రెండు గంటల వరకు కూడా ప్రజలు క్యూలో నిలబడి ఓటు వేశారని చెప్పారు. తమ అంచనాలకు అనుగుణంగానే ఓటింగ్ శాతం నమోదైందని, ప్రస్తుత ఎన్నికల్లో దేశంలోనే అత్యధికంగా ఏపీలో పోలింగ్ శాతం నమోదైందని తెలిపారు.

---

డిపాజిట్లు కూడా రావనే ఫ్రస్టేషన్‌తో

# పేట్రేగుతున్న వైసీపీ నేతలు

- టీడీపీ నేతలు, సానుభూతిపరులపై దాడులు దుర్మార్గం
- ప్రజలంతా ఏకమై జగన్‌రెడ్డి రౌడీ రాజ్యానికి ముగింపు పలికారు
- ఓటమి ఖాయమని తెలిసి వైసీపీ మూకల దాడులు. దౌర్జన్యాలు
- ఇంతకింతా వడ్డీతో సహా చెల్లిస్తామన్న అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి రౌడీ రాజ్యానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమయిన తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వైసీపీ నేతల్లో నిరాశ, నిస్పృహలు పరాకాష్టకు చేరటంతో దిక్కుతోచక ఎక్కడికక్కడ టీడీపీ వారిపై దాడులకు దిగుతు న్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. జూన్ 4న వచ్చే ఫలితాల్లో కనీసం డిపాజిట్లు కూడా దక్కే అవకాశం లేదని తెలిపోవటంతో వైసీపీ నాయకులు,ఆపార్టీ గూండాలు.. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని రాష్ట్రమంతా పేట్రేగిపోతున్నారని విమర్శించారు. పల్నాడులో పిన్నెల్లి సోదరుల అరాచకాలకు ఏకంగా 144 సెక్షన్ విధించాల్సిన దుస్థితి ఏర్పడింది. భారీగా పోలీసుల్ని మోహరించి పిన్నెల్లి రౌడీల నుండి ప్రజల్ని కాపాడు కోవాల్సి వస్తోంది. వందలాది మంది రౌడీలు రాళ్ళు, రాడ్లు, కత్తులు పట్టుకుని రోడ్లపై వీరంగం సృష్టిస్తున్నారంటే రాష్ట్రం లో ఏం జరుగుతోందో తెలియటం లేదు. జగన్ రెడ్డి అరాచకానికి ఇంకెంత మంది పేదల్ని బలితీసుకుంటారు? మరోవైపు ఆళ్లగడ్డలో భూమా అఖిలప్రియ అనుచరులపై వైసీపీ నేతలు రాడ్లతో దాడికి పాల్ప డ్డారు. శాంతి,భద్రతలను కాపాడాల్సిన పోలీసులు ఏం చేస్తున్నారు. అనంతపురం లో జేసీ దివాకర్ రెడ్డి ఇంట్లోకి పోలీసులు చొరబడి కార్యకర్తలు, నాయకులపై దాడి చేశారు. ఇంట్లోని పనిమనుషుల్ని కూడా ఎత్తుకెళ్లడం సిగ్గుచేటు. జగన్‌రెడ్డి గూండా ల చేతుల్లో పోలీసులు సైతం కీలుబొమ్మ లుగా వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్య దేశంలో దాడులు,దౌర్జన్యాలకు తావులేదనే కనీస విజ్ఞత మరిచి వైసీపీ నేతలు రెచ్చి పోతున్నారు. ప్రతి ఒక్క దాడికి, ప్రతి ఒక్క ఘటనకు వడ్డీతో సహా తిరిగి చెల్లించి తీరుతాం. జగన్ రెడ్డి మాఫియా డాన్‌లకు, రౌడీ షీట్లకు ఫుల్ క్లారిటీతో 70 ఎంఎం సినిమా త్రీడీలో చూపిస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

---

## ఆ రూ. 38 వేల కోట్లు ఏమయ్యాయి?

- అప్పుల ద్వారా 24 వేల కోట్లు
- బటన్ నొక్కినా పడని డబ్బులు రూ. 14 వేల కోట్లు
- ఇప్పటికీ లబ్ధిదారులకు చెల్లించని డబ్బులు
- సొంత కాంట్రాక్టర్లకు విడుదల చేసేందుకు కుట్ర
- టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్



అమరావతి, చైతన్యరథం: గత రెండు నెలల రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్ద 38 వేల కోట్ల రూపాయలు ఉండాలని, కానీ ప్రభుత్వం మాత్రం లబ్దిదారులకు నిధులు విడుదల చేయడం లేదని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ చెప్పారు. ప్రభుత్వం వద్ద ఉన్న నిధులన్నీ లబ్దిదారులకు విడుదల చేయకుండా సొంత కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు జగన్‌రెడ్డి కుట్ర చేస్తున్నాడని అన్నారు. ఎటూ ఓడిపోతామని తెలిసే తన బినామీ కాంట్రాక్టర్లకు నిధులు చెలించి లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ప్రభుత్వ నిధులను కాంట్రాక్టర్లకు చెల్లించకుండా ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు వరకు 17 వేల కోట్ల రూపాయల వరకు అప్పులు చేసిందని, ఏపీఎండీసీ ద్వారా బాండ్లు జారీ చేసి మరో ఏడు వేల కోట్ల రూపాయలను కూడా తీసుకుందని తెలిపారు. ఈ 24 వేల కోట్ల రూపాయలు కాక...బటన్ నొక్కినా ప్రజలకు చేరలేదని చెప్పిన 14 వేల కోట్ల రూపాయలు కూడా ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు రాష్ట్రప్రభుత్వానికి కేంద్ర పన్నుల వాటా కింద మరో మూడు వేల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇవి కాక రాష్ట్ర ప్రభుత్వ పన్నుల నుండి నెలకు 8 వేల కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుందని చెప్పారు. ఉద్యోగుల జీతాలు, పింఛన్లకు 8 వేల కోట్ల రూపాయలు పోయినా మిగిలిన మొత్తం ఏం చేశారని ప్రశ్నించారు. ఎన్నికల షెడ్యూల్ రాక ముందు తన బినామీ కాంట్రాక్టర్లకు 16 వేల కోట్ల రూపాయలను హడావిడిగా విడుదల చేసి లబ్ది చేకూర్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వం...ఇప్పుడు కూడా అదేవిధంగా లబ్దిదారులకు ఎగనామం పెట్టి కాంట్రాక్టర్లకు చెల్లించే ప్రయత్నంలో ఉన్నారని అన్నారు. ఏటూ ఓడిపోతున్నామని తెలిసే ఈ దురాగతానికి ఒడిగడుతున్నారని నీలాయపాలెం విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

# నివురుగప్పిన నిప్పులా పల్నాడు!

- మూడు సెగ్మెంట్లలో కొనసాగుతున్న ఉద్రిక్తత
- మాచర్లలో భారీ పోలీస్ బలగాల మోహరింపు
- కొనసాగుతున్న వైకాపా ఎమ్మెల్యేల హౌస్ అరెస్ట్
- కీలక ప్రాంతాల్లో సెక్షన్ 144 కొనసాగింపు
- తాడిపత్రిలోనూ ఉద్రిక్తత.. పోలీస్ లాఠీచార్జి
- డిఎస్పీ ఓవరాక్షన్‌తో దివ్యాంగుడికి గాయాలు
- వేరే ప్రాంతానికి ఎమ్మెల్యే పెద్దారెడ్డి తరలింపు
- అస్వస్థతతో కిమ్స్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే జేసీ
- పులివర్తి కేసు: పోలీస్ అదుపులో ఆరుగురు
- పోలీస్ నిర్లక్ష్యంపై ఆందోళనకు దిగిన పులివర్తి భార్య
- కొనసాగుతున్న వైసీపీ మూకల కవ్వింపులు



పల్నాడు (చైతన్య రథం): ప్రస్తుతం పల్నాడు నివురుగప్పిన నిప్పును తలపిస్తోంది. రాష్ట్రంలో ఎన్నికల హింసాత్మక ఘటనలు తాత్కాలికంగా చల్లారినా.. మాచర్ల, గురజాల, నరసరావుపేట సెగ్మెంట్లలో మాత్రం ఎప్పుడేం జరుగుతందోనన్న భయాందోళనలు ముసురుకున్నాయి. ఈసీ చీవాట్లతో అలెర్టయిన పోలీస్ యంత్రాగం.. హింసావాదంపై ఉక్కుపాదం మోపడానికి సిద్ధమైనట్టు కనిపిస్తోంది. బుధవారంనాటి పరిణామాల్లో భారీ పోలీస్ బలగాలు పల్నాడును చుట్టుముట్టాయి. ఇప్పటికే 144 సెక్షన్ అమలవుతున్న నేపథ్యంలో భారీ బలగాలు దిగుమతి కావడం.. మాచర్లలో టెన్షన్ నెలకొంది. ముఖ్యంగా కారంపూడి, కొత్తగణేషునిపాడులో హింసాత్మక ఘటనలు జరిగినందున మొత్తం 19 కంపెనీల బలగాలను మోహరించారు.

మరోపక్క జిల్లాలోని మాచర్ల, గురజాల, నరసరావుపేట నియోజకవర్గాలపై పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి మాచర్లలోనే ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ సైతం అవిశ్రాంత పర్యవేక్షణలో నిమగ్నమయ్యారు. మాచర్లలో అడుగడుగునా పోలీసులు మోహరించడం, ఎక్కడికక్కడ పికెట్‌లు నిర్వహిస్తుండటం, పట్టణంలోకి వచ్చేవారి వాహనాలను తనిఖీ చేస్తుండటంతో.. ఒక విధిమైన టెన్షన్ వాతావరణమే కనిపిస్తోంది.

### ముగ్గురు వైకాపా ఎమ్మెల్యేల హౌస్ అరెస్ట్

ఎన్నికల హింసను అదుపు చేయడంలో భాగంగా ముగ్గురు వైసీపీ ఎమ్మెల్యేలను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురజాలలో కాసు మహేశ్వరరెడ్డిని, నరసరావుపేటలో గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని, మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డితోపాటు ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిని పోలీసలు గృహనిర్బంధంలో ఉంచారు. హింస చెలరేగిన ప్రాంతాల్లో ఇప్పటికే 144 సెక్షన్ అమలులో ఉండటంతో, ముగ్గురికంటే ఎక్కువమంది గుమిగూడవద్దని ఎస్పీ బిందుమాధవ్ ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూనే.. సామాన్యుల జీవనానికి ఆటంకాలు కలిగించబోమని పోలీసులు పదేపదే ప్రచారం చేస్తున్నారు.

### కుంకలగుంటలో ఉద్రిక్తత..

సత్తెనపల్లి నియోజకవర్గంలోని కుంకులగుంటలో బుధవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. తెలుగుదేశం నేత కనుమూరి బాజీ చౌదరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలియడంతో తెదేపా కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామానికి చేరుకున్నారు.

వైకాపా నేతల ఒత్తిడితోనే కనుమూరిని నిబంధనలకు విరుద్ధంగా అరెస్టు చేశారని కార్యకర్తలు, గ్రామస్థులు పోలీసులతో వాగ్వా దానికి దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. వాహనాలను అడ్డుకొని పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉన్నందున.. ఎలాంటి దాడులు, ఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే బాజీని అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. పోలింగ్ సమయంలో బాజీ చౌదరితోపాటు ఆయన బంధువులపైనా వైకాపా దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. పల్నాడు జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ తెదేపా నేతలను పోలీసులు గృహనిర్బంధం చేశారు.

### పులివర్తి కేసు: పోలీసుల అదుపులో ఐదుగురు

చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై జరిగిన హత్యాయత్నం కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బుధవారం ఆరుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న రామచంద్రాపురం పోలీసులు, వారిని తిరుపతి తరలించి విచారిస్తున్నారు. ఈ కేసులో నిందితులుగావున్న జెడ్పీటీసీ భర్త భానుప్రకాష్ రెడ్డి, నడవలూరు సర్పంచ్ గణపతిరెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు. పులివర్తిపై దాడిలో 15మంది పాల్గొన్నట్లు సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు ఇప్పటికే గుర్తించారు. నిందితులను గంటలో అదుపులోకి తీసుకుంటామని మంగళవారం ప్రకటించిన జిల్లా ఎస్పీ, బుధవారం సాయంత్రం వరకూ అదుపులోకి తీసుకోకపోవడంపై తెదేపా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన భర్తపై హత్యాయత్నానికి పాల్పడిన దుండగులను ఒకరోజు గడిచినా పోలీసులు అరెస్టు చేయకపోవడంపై పులివర్తి నాని భార్య సుధారెడ్డి ఆందోళనకు దిగారు. చంద్రగిరి తెదేపా నేతలతో కలిసి తిరుచానూరు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించిన ఆమె.. పోలీసులు చర్యలు తీసుకోవాలని అడిగితే జూన్ 4వరకు ఆగాలని చెబుతున్నారని ఆక్షేపించారు. "నా భర్త ఒక్క సెకెనులో ప్రాణాలతో బయటపడ్డారు. జూన్ 4వరకు సైలెంట్‌గా ఉండాలంటూ సీఐ, ఎస్సై ద్వారా ఎస్పీ మెసేజ్ పంపారు. వైకాపా వాళ్లను టచ్ చేయలేరట. జూన్ 4 తర్వాత చెవిరెడ్డి అని కూడా చూడకుండా కాళ్లు విరగ్గొడతామని అంటున్నారు. 30మందితో వీడియో ఫుటేజీలతో ఆధారాలు ఇస్తే.. ఒక్కరినైనా అరెస్టు చేయలేకపోతే ఇంకా ప్రజాస్వామ్యం ఎందుకు? అని సుధారెడ్డి ప్రశ్నించారు.

### తాడిపత్రిలో 144 సెక్షన్.. వేర్వేరు ప్రాంతాలకు జేసీ ప్రభాకర్, పెద్దారెడ్డి తరలింపు

అనంతపురం జిల్లా తాడిపత్రిలో బుధవారం సైతం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే కేతిరెడ్డి మనుషులు ఆకస్మిక దాడులకు పొంచివున్నారన్న సమాచారం పోలీసులకు అందడంతో పోలీస్ యాక్షన్‌కు దిగారు. వైసీపీ కేతిరెడ్డి, తెదేపా జేసీ దివాకర్‌రెడ్డి మనుషులు గుమిగూడివున్న ప్రాంతాల్లో పోలీసులు లాఠీఛార్జికి దిగి చెల్లాచెదురు చేశారు. గత రెండు రోజులుగా జరుగుతున్న ఘర్షణలు ఏమాత్రం సద్దుమణగకపోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం తెల్లవారుజామున మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసాల వద్ద ఉన్న కార్యకర్తలను పోలీసులు లాఠీఛార్జి వేసి అదుపులోకి తీసుకున్నారు. లాఠీఛార్జిలో జేసీ ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో పనిచేసే దివ్యాంగుడు కిరణ్‌కుమార్, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడినుంచి మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. గతంలో వైకాపాకు అనుకూలంగా పనిచేసిన డీఎస్పీ చైతన్య ఆధ్వర్యంలో లాఠీచార్జ్ జరగడం గమనార్హం. మరోపక్క జేసీ ప్రభాకర్‌రెడ్డి, పెద్దారెడ్డిని వేర్వేరు ప్రాంతాలకు తరలించారు. ఇరు పార్టీల కార్యకర్తలు తాడిపత్రి పట్టణంలోకి రాకుండా పోలీసులు దారులన్నీ మూసివేశారు. 144 సెక్షన్ విధించి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### డీఎస్పీ పిలుస్తున్నారంటే వెళ్లా: దివ్యాంగుడు కిరణ్

రాత్రి ఒంటిగంటకు డీఎస్పీ చైతన్య పిలుస్తున్నారని చెప్పి ముగ్గురు స్పెషల్ పార్టీ పోలీసులు వచ్చారని లాఠీఛార్జిలో గాయపడిన దివ్యాంగుడు కిరణ్ తెలిపారు. 'పోలీసులు పిలవగానే వారితో పాటు వెళ్లా. అప్పటికే మావాళ్లందరినీ కొట్టి బస్సు ఎక్కిస్తున్నారు. నేను బస్సు ఎక్కడానికి వెళ్తున్న సమయంలో డీఎస్పీతో పాటు పోలీసులంతా కలిసి కొట్టారు. దాడి చేస్తుంటే చేతులు విరిగాయని చెప్పా. బస్సు ఎక్కాలని పరుష పదజాలంతో దూషించారు. బస్సు దిగగానే టౌన్ సీఐ నన్ను చూసి దెబ్బలు ఎలా తగిలాయని ప్రశ్నించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి వదిలిపెట్టారు' అని బాధితుడు కిరణ్ వివరించారు. కిరణ్ పరిస్థితి విషమంగా ఉండటంతో అతడిని తాడిపత్రి నుంచి అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

### సికింద్రాబాద్ కిమ్స్‌లో చేరిన జేసీ

మంగళవారంనాటి హింసాత్మక ఘటనల నేపథ్యంలో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయోగించిన బాష్పవాయువు ప్రభావంతో మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ కారణంగా జేసీ ప్రభాకర రెడ్డి సికింద్రాబాద్ కిమ్స్‌లో చికిత్స పొందుతున్నారని ఆయన కుమారుడు అస్మిత్‌రెడ్డి తెలిపారు. వైద్య నిర్ధారణ పరీక్షలు పూర్తైన తర్వాత బులెటిన్ విడుదల చేస్తామని వైద్యులు ప్రకటించారు.

# చంద్రగిరి ఉప ఎన్నికకు కుట్ర

## నన్ను టార్గెట్ చేయడం వెనుక లక్ష్యమదే: పులివర్తి

- ఓటమి వాళ్లకు అర్థమయ్యాకే ప్లాన్ చేశారు
- నా గన్‌మెన్ నాకు ప్రాణం పోశాడు..
- దాడి చేసినోళ్లు పుదుచ్చేరిలో ఉన్నట్టు సమాచారం
- వాళ్లకు వసతి చూస్తున్నది చెవిరెడ్డే...
- ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన పులివర్తి



తిరుపతి (చైతన్య రథం): తాము ఓడిపోతామని వైసీపీకి స్పష్టమైన అవగాహన వచ్చాకే.. ఉప ఎన్నిక కోసమే తనను టార్గెట్ చేశారని చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నాని స్పష్టం చేశారు. తిరుపతిలోని పద్మావతి మహిళా యూనివర్సిటీలో వైకాపా మూకల దాడిలో తీవ్రంగా గాయపడిన పులివర్తి, చికిత్స అనంతరం బుధవారం ఆస్పత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. తనపై దాడి జరిగిన తీరును వివరిస్తూ.. పథకం ప్రకారమే దాడి జరిగిందన్నారు. ఉప ఎన్నిక కోసమే తనను అంతమొందించాలన్న లక్ష్యంతోనే హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులు ప్రస్తుతం పుదుచ్చేరిలో ఉన్నట్టు సమాచారం ఉందని, వసతిసౌకర్యాల బాధ్యతను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చూస్తున్నాడని ఆరోపించారు. తెదేపా అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్‌తోపాటు ఇతర నేతలు సైతం తనకు అండగా ఉన్నారని పులివర్తి స్పష్టం చేశారు.

మధ్యాహ్నం 3 గంటలకు పద్మావతి మహిళా యూనివర్సిటీలో సమావేశం ఉందంటూ ఆర్వో ఫోన్ చేయడంతో అక్కడకు వెళ్లానని, ఇంకా లోపలికి వెళ్లకముందే 40మంది సాయుధులు తనపై దాడికి ఉపక్రమించారని పులివర్తి చెప్పారు. తప్పించుకోడానికి అవకాశం లేకుండా కారులు అడ్డుపెట్టి, నా పక్కకు కత్తి పట్టుకొని ఒకరు,సమ్మెట ఎత్తుకొని మరొకరు వచ్చి దాడి చేశారన్నారు. దాడినుంచి తప్పించుకునే ప్రయత్నంలో భుజానికి గాయమైందని, లేదంటే పుర్రె దెబ్బతినేదని పులివర్తి వివరించారు. తాను కారులో ఉన్నప్పుడు అద్దాలు పగుల గొట్టారని, తర్వాతే కిందకు దిగానని పులివర్తి వివరించారు.

### గన్‌మెన్ లేకపోతే చనిపోయేవాణ్ని!

'నేను బతికి ఉన్నానంటే కారణం గన్మెన్, నాతో వున్న ఇద్దరు ముగ్గురు పిల్లలు. వాళ్లే దుండగులు రాకుండా అడ్డుకున్నారు. అయినా ఇద్దరు వచ్చి నన్ను లాక్కెళ్లి స్కార్పియోలో వేసుకొని వెళ్లబోయారు. అ టైంలో గన్మెన్ లేకపోయి ఉంటే చనిపోయేవాడినని, గన్మెన్ మూకలతో పోరాడుతుంటే.. నాతోవున్న పిల్లలు నన్ను తీసుకెళ్లి మా బండిలో వేశారని వివరించారు. ఇదంతా 15 - 20 నిమిషాల పాటు జరిగినా ఏ పోలీస్ అధికారీ అక్కడికి రాలేదని, అంతకుముందు నేను కారులో ఉన్నప్పుడే అటాక్ జరిగిందని చంద్రగిరి డీఎస్పీకి చెప్పానన్నారు. ఆయన సమాచారం ఇచ్చివుంటే రెండు నిమిషాల్లోనే పోలీసులు అక్కడికి వచ్చి ఉండేవాళ్లు, కానీ ఎవరూ రాలేదన్నారు. దీన్నిబట్టి మాకున్న సమాచారం ప్రకారం.. కొందరు పోలీసులకు ఇది ముందే తెలుసని, నాకు తెలిసి ఎస్పీకి తెలిసి ఉండకపోవచ్చున్నారు. 'ఈ దాడి చిత్తూరు కల్చర్ కాదు. కడప కల్చర్. ఇదంతా పథకం ప్రకారమే జరిగింది. నా ముందు కొందరు అడ్డంగా నిలబడ్డారు. నేను తప్పించుకోకుండా వెనుక కారును అడ్డం పెట్టారు. దాంట్లోంచే సుత్తులు, గొడ్డళ్లు, బీరు బాటిళ్లు, రాళ్లు తెచ్చుకున్నారు' అని పులివర్తి వివరించారు.

"ఈ దాడిలో వైకాపా వాళ్లు 70-80శాతం ఉంటే. ఇంకొందరు కొత్త వాళ్ళు ఉన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టడానికి వాళ్లను తీసుకొచ్చారు. ఈ ఘటన జరగడానికి గంట ముందు విక్టరీ బార్లో 100మంది వరకు మద్యం తాగారు. బాస్కర్‌రెడ్డి సీన్లో ఉండడు.. ఒంగోలులో కూర్చొని నడిపించాడు. నన్ను ఎటాక్ చేసిన వాళ్లంతా ఇప్పుడు పుదుచ్చేరిలో ఉన్నారు. వాళ్లకు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బు పంపారు. నేను ఆస్పత్రిలో ఉంటే.. అలిపిరి సీఐ రామచంద్రారెడ్డి మా కార్యకర్తలపై సీఆర్పీఎఫ్ సిబ్బందితో లాఠీఛార్జి చేయించారు. రామచంద్రారెడ్డి.. చెవిరెడ్డి, భాస్కరరెడ్డికి బంధువు. ఈ దాడిలో కొందరికి చెయ్యి విరిగితే.. రుయాలో చేరారు" అని పులివర్తి వివరించారు.

### డిఎస్పీ చైతన్య ఓవరాక్షన్‌పై

## ఎస్పీ అమిత్ సీరియస్

తాడిపత్రిలో పోలీసుల దాడులపై ఎస్పీ అమిత్ బర్దర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో వ్యక్తులపై పోలీసులు దాడికి పాల్పడటాన్ని ఎస్పీ సీరియస్‌గా తీసుకున్నారు. తాడిపత్రికి వచ్చిన డిఎస్పీ చైతన్యను అనంతపురం పిలిపించిన ఎస్పీ అమిత్, జరిగిన ఘటనపై సంజాయిషీ తీసుకున్నారు. జేసీ ఇంట్లో సేవకులు, కంప్యూటర్ ఆపరేటర్ కరణ్‌పై బుధవారం తెల్లవారుఝామున చైతన్య ఆదేశాల మేరకు పోలీసులు దాడి చేయడం తెలిసిందే. అర్ధరాత్రి అమాయకులపై దాడులు చేసిన డీఎస్పీ చైతన్యపై మండిపడిన ఎస్పీ అమిత్, రాజంపేట నుంచి తాడిపత్రికి వచ్చిన డీఎస్పీని అనంతపురం పిలిపించారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇంటిపై దాడులపై డీఎస్పీ చైతన్యనుంచి ఎస్పీ అమిత్ వివరణ తీసుకున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు తాడిపత్రి నుంచి డీఎస్పీ చైతన్య రాజంపేట వెళ్లిపోయారు.

### పులివర్తి నానిని

## పరామర్శించిన నారాయణ

తిరుపతి: చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నానిని బుధవారం సీపీఐ నారాయణ పరామర్శించారు. పులివర్తి నానిపై దాడి ప్రజాస్వామ్యంపై దాడేనన్న నారాయణ, రాష్ట్రంలో ఎక్కడా వైసీపీ అభ్యర్థులు గెలవరని తెలియడంతో వారిలో ఓటమి భయం నెలకొందన్నారు. సహజంగా ఎన్నికల నిర్వహణలో పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని, దాడి జరుగుతోందని చెప్పినా పోలీసులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కౌంటింగ్ వరకైనా ఈవీఎంలను జాగ్రత్తగా ఉంచుతారన్న నమ్మకం లేదని పోలీస్ సమర్థతపై అనుమానాలు వ్యక్తం చేస్తూ.. పద్మావతి వర్సిటీలోని ఈవీఎంలకు భద్రత పెంచాలి సీపీఐ నారాయణ డిమాండ్ చేశారు.

### ఇసుక దిబ్బ తగిలి

## కృష్ణలో నిలిచిన లాంచి

ఎన్టీఆర్ జిల్లా: కృష్ణా నదిలో ప్రయాణికులతో వెళ్తోన్న లాంచి ఇసుకు దిబ్బలు తగిలిన కారణంగా నిలిచిపోయింది. 25 మంది ప్రయాణికులతో బయల్దేరిన లాంచి రాయపూడి నుంచి ఇబ్రహీంపట్నం వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఇబ్రహీంపట్నం -రాయపూడికి మధ్యలో ఇసుక దిబ్బ తగలడంతో అక్కడికక్కడే లాంచి నిలిచిపోయింది. ప్రయాణికులను ఒడ్డుకు తీసుకురావడంలో లాంచి యాజమాన్యం విఫలమవ్వడంతో, ప్రయాణికులు తీవ్ర భయాందోళనలతో కేకలు వేయడం మొదలుపెట్టారు. లాంచీలో ఉన్నవారిని కాపాడేందుకు మరో లాంచి వెళ్లినట్టు సమాచారం. విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు చిన్న పడవల సాయంతో ప్రయాణికులను ఒడ్డుకు చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని నెలలుగా కృష్ణాలో లాంచీల రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. గత నెల నుంచి మరలా లాంచీలను ప్రారంభించారు.

### తిరుపతి రూరల్ స్టేషన్ వద్ద

## చెవిరెడ్డి హైడ్రామా..

తాడిపత్రి: తాడిపత్రిలో ఎన్నికల ఘర్షణలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. మూడు రోజులుగా జేసీ దివాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర రెడ్డి వర్గీయుల మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటుండటంతో.. చెవిరెడ్డిని అక్కడినుంచి బయటి ప్రాంతానికి తరలించారు పోలీసులు. గృహనిర్బంధంలో ఉండాలన్న పోలీసుల ఆదేశాలను లెక్కచేయని చెవిరెడ్డి బుధవారం సాయంత్రం బయటకు వచ్చారు. పోలీస్ సూచనలు లెక్కచేయకుండా స్ట్రాంగ్ రూం వద్దకు వెళ్లేందుకు చెవిరెడ్డి, అతని కొడుకు మోహిత్‌రెడ్డి ప్రయత్నించడంతో.. పోలీసులు అదుపులోకి తీసుకుని తిరుపతి గ్రామీణ పోలీస్‌స్టేషన్ వద్దకు తీసుకొచ్చారు. పోలీస్‌స్టేషన్ వద్ద కారు దిగకుండా కారులోనే కూర్చున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కొడుకు మోహిత్‌రెడ్డి హైడ్రామా క్రియేట్ చేస్తున్నట్టు సమాచారం.

**బలరాంపేటలో పోలీస్ పికెట్**

మచిలీపట్నం బలరాంపేటలో వైసీపీ కవ్వింపు చర్యలకు పాల్పడింది. టీడీపీ కార్యకర్తపై వైసీపీ మూకలు రాళ్లతో దాడికి యత్నించారు. పోలింగ్ రోజు బూత్ ఏజెంట్ల మధ్య వివాదం కారణంగానే ఈ దాడికి ప్రయత్నించినట్టు తెలుస్తోంది. ఈ ఘర్షణ చిలికి చిలికి గాలివానగా మారే పరిస్థితి ఉండటంతో మచిలీపట్నం బలరాంపేటలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు.



బుధవారం గవర్నర్‌ను కలిసి వినతిపత్రం అందిస్తున్న ఎన్డీయే నేతలు

### ఓటమి అక్కసుతోనే..

# వైసీపీ హింస

## చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు ఎన్డీఏ నేతల ఫిర్యాదు

- అరాచకాలు జరుగుతున్నా చోద్యం చూస్తున్న పోలీసులు
- ఐదేళ్ల హింసా రాజకీయాలకు ప్రజలు ముగింపు పలికారు
- దాడులకు ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- శాంతి, భద్రతలను పునరుద్ధరించాలి

అమరావతి(చైతన్యరథం): పోలింగ్ రోజు, ఆ తరువాత రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న దాడులు, దౌర్జన్యాలను ఎన్డీఏ నేతలు బుధవారం గవర్నర్ అబ్దుల్ నజీర్ దృష్టికి తీసుకెళ్లారు. ఓడిపోతున్నామనే అక్కసుతోనే అధికార వైసీపీ ఈ దాడులు చేయిస్తోందని వివరించారు. హింసాకాండకు బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకుని శాంతి భద్రతలను పునరుద్ధరించాలని గవర్నర్‌ను కూటమి నేతలు కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నేతలు మాట్లాడారు.

**చోద్యం చూసిన పోలీసులు: వర్ల రామయ్య**

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ అరాచకాలను ఎదుర్కొని ఓటు హక్కు వినియోగించుకున్నవారందరికీ కూటమి తర పున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో నశించిన శాంతి భద్రతలు, ప్రభుత్వ దౌర్జన్యాలు, టీడీపీ నేతలపై జరిగిన దాడుల గురించి గవర్నర్‌కు వివరించాం. పోలీసు అధికారులు, సిబ్బంది వ్యవహరించిన తీరు గురించి చెప్పాం. మాచర్ల, తాడిపత్రి, చంద్రగిరి, పూతలపట్టు, నరసరావుపేట ఇలా అనేక చోట్ల వైకాపా నేతలతో పోలీసులు కుమ్మక్కై టీడీపీ నాయకులపైనా, ప్రజల పైనా దాడులు, దౌర్జన్యాలు చేశారు. వీటన్నిటిపైనా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరాము. రాడ్లు, కర్రలు, పెట్రోల్ క్యాన్లతో వైసీపీ నాయకులు విచ్చల విడిగా తిరుగుతుంటే పోలీసులు చోద్యం చూసిన విషయాన్ని ఆధారాలతో సహా గవర్నర్‌కు సమర్పిం చాం. వీటిని చూసి గవర్నర్ కూడా ఆశ్చర్యపోయారు.

మాచర్లలో పిన్నెల్లి సోదరులు చేసిన అరాచకాలు సినిమాలను తలపించేలా ఉన్నాయి. చంద్రగిరిలో పులి వర్తి నానిని చంపడానికి ప్రయత్నించారు. తాడిపత్రిలో పెద్దారెడ్డి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించాడు. వీటన్నింటి పైన తప్పకుండా చర్యలు తీసుకుంటానని, ఇకపై జరగకుండా చూస్తానని గవర్నర్ హామీ ఇచ్చారు. అధికార పార్టీతో లాలూచీ పడిన, అసమర్థ పోలీసు అధికారులపైన, ఎన్నికల విధుల్లో లోపభూయిష్టంగా వ్యవహరించిన వారందరిపై చర్యలు తీసుకుంటామని గవర్నర్ హామీ ఇచ్చారు. జగన్మోహన్‌రెడ్డి ఆటలు ఇక సాగవని వర్ల స్పష్టం చేశారు.

**ఓటమి తప్పదనే దాడులు: దినకర్**

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అత్యధిక పోలింగ్ నమోదు అవుతుండటం చూసి, ఓటర్లను భయపెట్టి పోలింగ్‌కు దూరం చేసేందుకు జగన్మోహన్ రెడ్డి హింసను ప్రేరేపించారు. పోలింగ్ శాతాన్ని తగ్గించడానికి ప్రయత్నించారు.

ఈ రాక్షస పరిపాలనకు చరమగీతం పాడాలని నిర్ణయించుకున్న ప్రజలు హింసకు భయపడకుండా 82 శాతం మేర ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషదాయకం. ఇది ప్రజాస్వామ్య విజయం. కూటమి భారీ విజయం సాధించబోతుందని వైసీపీ నాయకులకు అర్థమయ్యే టీడీపీ నాయకులపై దాడులకు తెగబడ్డారు. ఇవన్నీ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. గవర్నర్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి, డీజీపీకి ఈసీ నుంచి సమన్లు వచ్చాయి. గవర్నర్ కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్థిక పరమైన అంశాల్లో కూడా అంతా అస్తవ్యస్తం చేస్తున్నారు. పథకాల లబ్ధిదారుల ఖాతాల్లో వేయాల్సిన రూ.14,200 కోట్లు, ఓడిపోతున్నమని తెలిశాక సొంత కాంట్రాక్టర్లకు దోచి పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయం కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. న్యాయం చేస్తామని గవర్నర్ హామీ ఇచ్చారని దుగులు దినకర్ తెలిపారు.

**పోలీసుల హింసను ప్రేరేపించారు: చల్లపల్లి**

జనసేన నేత చల్లపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర ప్రజలందరూ ఏకపక్షంగా కూటమికి ఓటేస్తున్నారని తెలుసుకున్న వైసీపీ నేతలు దిక్కుతోచక అల్లర్లు, హింసకు దిగారన్నారు. పోలింగ్ అడ్డుకునేందుకు విఫలయత్నాలు చేశారు. వీటన్నిటినీ గవర్నర్‌కి తెలిపాము. తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు.

**చర్యలు తీసుకుంటామన్నారు: బొండా**

తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తిరుపతి, చంద్రగిరిలో  ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అరాచకాలు అన్నీ ఇన్నీ కావన్నారు. పులివర్తి నానిపై జరిగిన హత్యా ప్రయత్నం, తాడిపత్రిలో పెద్దారెడ్డి అరాచకాలు, నరసరావుపేటలో దుర్మార్గాలు, మాచర్లలో మహిళ పైన దాడి, దర్శిలో శ్రీలక్ష్మి కుటుంబ సభ్యుల పైన దాడులు, వీటన్నింటిని  గవర్నర్ దృష్టికి తెచ్చాం. చర్యలు తీసుకుంటామని గవర్నర్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారని బొండా తెలిపారు.

**నిరాశ, నిస్పృహలతోనే దాడులు: దేవినేని**

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల అనంతరం కూడా శాంతిభద్రతలు లోపించాయన్నారు. ఓడిపోతున్నామనే నిరాశ నిస్పృహలతో, సహనం కోల్పోయి వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నారు. పల్నాడు జిల్లాలో దాడులు చేస్తున్నా, పెట్రోల్ పోసి తగలబెడుతున్నా పోలీసులు పట్టించుకోలేదు. బూత్‌ల వద్ద బందోబస్తు లేదు. ఇవన్నీ జగన్‌రెడ్డి కుట్రలో భాగమే. అరాచకాలు సృష్టించారు. వీటన్నింటిని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. కచ్చితంగా ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని గవర్నర్ హామీ ఇచ్చారు. ఎన్డీఏ నేతలు పల్నాడు వెళ్లి బాధితులకు ధైర్యం కల్పిస్తాం. అందుకు గవర్నర్‌ని అనుమతి కోరామని దేవినేని చెప్పారు.

**పల్నాడులో నిప్పు రాజేశారు: జంగా కృష్ణమూర్తి**

టీడీపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజానీకం ఎప్పుడూ లేనివిధంగా భారీస్థాయిలో ఎన్నికల్లో పాల్గొని ఓట్లేశారన్నారు. పోలింగ్‌ను అడ్డుకునేందుకు వైసీపీ నాయకులు అరాచకాలు సృష్టించారు. పల్నాడులో నిప్పు రాజేసి చలి కాచుకుంటున్నారు. ఇప్పటికైనా కక్షలు కార్పణ్యాలను నివారించాలని డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# ఓటమి తప్పదనే నిస్పృహలోనే వైసీపీ దాడులు

- ఇప్పటికీ జగన్‌రెడ్డి తొత్తులుగానే కొందరు పోలీసులు
- ఓటర్లను భయపెట్టి బూత్‌లకు రాకుండా చేయాలనే కుట్రతోనే విధ్వంసం
- భయపడకుండా కసితో ఓటేసిన జనం
- దిక్కుతోచక టీడీపీ అభ్యర్థులు, కార్యకర్తలపై వైసీపీ నేతల దాడులు
- వైసీపీ నేతల హింసాకాండపై మండిపడ్డ టీడీపీ నేతలు

అమరావతి(చైతన్యరథం): ప్రజలందరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేస్తున్నారని అర్థమై, విధ్వంసం సృష్టించి ఓటర్లను బూత్‌లకు రాకుండా చేసేందుకు జగన్‌రెడ్డి కుట్ర పన్నినప్పటికీ దానిని వమ్ము చేసి జనం భారీస్థాయిలో ఓట్లు వేశారని టీడీపీ నేతలు అన్నారు. రాక్షస పాలకులను తరిమికొట్టడానికి కంకణం కట్టుకున్న జనం ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌లకు పోటెత్తారన్నారు. దీంతో ఓడిపోతున్నామన్న ఫ్రస్టేషన్‌లో వైసీపీ నేతలు దిక్కుతోచక దాడులకు తెగబడ్డారని టీడీపీ నేతలు మండిపడ్డారు. కొందరు పోలీసు అధికారులు కూడా వైసీపీతో కుమ్మక్కయి శాంతిభద్రతలను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నక్కా ఆనంద్ బాబు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు.

### పోలీసులు మారాలి: వర్ల

వర్ల రామయ్య మాట్లాడుతూ.. ఓటింగ్ సరళితో ఓడిపోతున్నానని అర్థమయిన జగన్‌రెడ్డి ఫ్రస్టేషన్‌లో ప్లాన్ బీ అమలు చేసి, అరాచకానికి తెరలేపాడని విమర్శించారు. దౌర్జన్యాలకు దిగి పోలింగ్‌బూత్‌ల్లో విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నం చేశాడు. ఓటర్లు పోలింగ్‌బూత్‌ల్లోకి



రాకుండా చేయడానికి కుట్ర పన్నారు. అయితే ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకునేందుకు సిద్ధమయిన జనం అందుకే వైసీపీ నేతల దాడులకు భయపడకుండా ఓటేశారు. ఇంత అరాచకం జరుగుతున్నా అడ్డుకోలేదంటే రాష్ట్రంలో అసలు పోలీసు వ్యవస్థ ఉందా అన్న సందేహం వస్తోంది. మాచర్లలో విధ్వంసం సృష్టిస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులను ఎందుకు అరెస్ట్ చేయలేదు. కర్రలు, రాడ్లు, బీరు సీసాలతో దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూడటం దారుణం. చట్టాన్ని, ధర్మాన్ని కాపాడాల్సిన పోలీసులు కళ్లప్పగించి చూడటం సిగ్గుచేటు. చంద్రగిరిలో ఓటమి భయం పట్టుకున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఉక్రోశం పట్టలేక దుర్మార్గానికి తెరలేపాడు. పులివర్తి నానిని చంపడానికి ప్రయత్నించాడు. ఇక తాడిపత్రిలో వైసీపీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి అసలు మానవత్వమనేదే లేదు. అక్కడి డీఎస్పీ చైతన్య రాష్ట్రంలోనే పనికిమాలిన పోలీసు ఆఫీసర్. అరాచకం చేస్తున్న పెద్దారెడ్డి చుట్టూ ఎస్కార్ట్‌లా తిరుగుతున్నాడు. విధ్వంసం చేస్తుంటే పెద్దిరెడ్డిని అరెస్ట్ చేయకుండా అతడికి కాపలా కాయడం దారుణం. రాష్ట్రవ్యాప్తంగా 25 నియోజకవర్గాల్లో వైసీపీ మూకలు విధ్వంసం సృష్టించారు. 119 సంఘటనలు జరిగాయి. దీనిపై గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తాం. మాచర్ల వెళ్లి బాధిత టీడీపీ నేతలకు భరోసా కల్పిస్తాం. ఇప్పటికీ కొంత మంది పోలీసులు జగన్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. వారు ఇకనైనా మారాలి లేదంటే మూల్యం చెల్లించుకోక తప్పదని వర్ల హెచ్చరించారు.

### వైసీపీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోనే దాడులు: ఆనంద్ బాబు

మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా హింసా రాజకీయంతో రాష్ట్రంలో రౌడీలు, గూండాలను జగన్ రెడ్డి పెంచి పోషించాడని దుయ్యబట్టారు. ఓడిపోతే శాశ్వతంగా జైలుకు పోవడం ఖాయమని.. జగన్‌రెడ్డి భయపడుతున్నాడు. అందుకే టీడీపీకి ఓట్లు వేసిన గ్రామాలు, టీడీపీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయిస్తున్నారు. మాచర్లలో జరిగిన దాడే దీనికి ప్రత్యక్ష నిదర్శనం. పరిస్థితిని అంచనా వేసిన టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముందుగానే ఎస్పీకి ఫిర్యాదు చేసినా..ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తెలంగాణ నుండి గూండాలు, రౌడీలను తీసుకువచ్చి కారంపూడిలో 3 గంటల పాటు భీభత్సం సృష్టించారు. ఎమ్మెల్యే సోదరుడు వెంకటరామిరెడ్డి దీనికి నాయకత్వం వహించాడు. చంద్రగిరిలో టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం చేశారు. తాడిపత్రిలో వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై దాడి చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి హింసా రాజకీయాలకు పాల్పడ్డారు. వైసీపీ నేతల



అరాచకాలతో విసిగిపోయిన జనం ఈ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ఉత్సాహం చూపించారు. దీంతో జగన్‌రెడ్డి లండన్ పారిపోవడానికి సిద్ధమయ్యాడు. లండన్‌లో కూర్చుని రాష్ట్రాన్ని రావణకాష్టం చేసేందుకు పన్నాగం పన్నుతున్నాడు. గతంలో కూడా లండన్‌లో ఉండి టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేయించాడు. సీఎస్ జవహర్‌రెడ్డి వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నాడు. నాలుగు నెలల ముందు బటన్ నొక్కిన పథకాలకు ఎన్నికల ముందు డబ్బులు విడుదల చేయాలని నానా యాగీ చేశారు. పోలింగ్ తరువాత విడుదల చేయాలని ఎన్నికల సంఘం చెబితే, పోలింగ్ ముగిసి రెండు రోజులైనా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేయలేదు. ఆ డబ్బులు సొంత కాంట్రాక్టర్లకు కట్టబెట్టి కమీషన్‌లు దండుకోవాలని చూస్తున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. వైసీపీ నేతల కుయుక్తులను అడ్డుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. జగన్‌రెడ్డి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అనంద్ బాబు సూచించారు.

### పోలీసు వ్యవస్థను ప్రక్షాళించాలి: జంగా కృష్ణమూర్తి

ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ వైసీపీ నేతలు ఏవిధంగా వ్యవస్థలను ప్రభావం చేస్తున్నారో చెప్పేందుకు ఈ ఎన్నికలే నిదర్శనమన్నారు. పై అధికారులు సూచనలు ఇస్తున్నా... వైసీపీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న కిందిస్థాయి అధికారులు మాత్రం చూస్తూ ఉండిపోయారు. వైసీపీ



మూకలు విధ్వంసం సృష్టిస్తున్నా పట్టించుకోలేదు. పల్నాడు ప్రాంతంలో ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ విధ్వంస రాజకీయానికి తెరలేపాడు. గ్రామాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. రాజకీయ స్వార్థం కోసం ప్రజల జీవితాలతో అనిల్ కుమార్ యాదవ్ ఆడుకుంటున్నాడు. జగన్ రెడ్డి అవినీతి అక్రమాలు, దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. శాశ్వతంగా ముఖ్యమంత్రిగా ఉండాలన్న జగన్ కల కలగానే మిగిలిపోతుంది. అందుకే నిరాశ, నిస్పృహలతో దాడులకు తెగబడుతున్నారు. పోలీసు వ్యవస్థలో ప్రక్షాళన జరగాలి. వైసీపీకి తొత్తులుగా మారి రాష్ట్రంలో రక్తపాతం జరుగుతున్నా పట్టించుకోని పోలీసులను మార్చాలి. రాష్ట్రాన్ని రక్షించుకోవాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకోవాలి. టీడీపీ కార్యకర్తలు సమన్వయం పాటించాలని సూచించారు.

### సజ్జల డైరెక్షన్‌లోనే దాడులు: దేవినేని

దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పెద్ద ఎత్తున పోలింగ్ జరగడంతో నిరాశ, నిస్పృహలకు లోనైన వైసీపీ నేతలు.. సలహాదారు సజ్జల డైరెక్షన్‌లో రాష్ట్రంలో విధ్వంసకాండకు పాల్పడ్డారని విమర్శించారు. బరితెగించిన వైసీపీ మూకల రక్తదాహానికి అమాయకులు



బలవుతున్నారు. పవిత్రమైన తిరుపతిలో పులివర్తి నానిపై హత్యాయత్నం చేశారు. నాని గన్‌మ్యాన్ తెగించి కాపాడకుంటే పులివర్తి నేడు ప్రాణాలతో ఉండేవారు కాదు. సమస్యాత్మక ప్రాంతాలు అని తెలిసినా.. అనేక సార్లు ఫిర్యాదు చేసినా ఎలక్షన్ కమిషన్ పట్టించుకోవడంలేదు. ఎన్నికల విధుల నుండి తొలగించిన ఆంజనేయులు, రాణాలాంటి కొంతమంది పోలీసు ఉన్నతాధికారులు తాడేపల్లి కొంపలో కూర్చుని సజ్జల, జగన్ రెడ్డి డైరెక్షన్‌లో అమాయకులైన కార్యకర్తలను బలిచేస్తున్నారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి. పోలీసులను సమస్యాత్మక ప్రాంతాలకు పంపించి అరాచక ఘటనలను నియంత్రించాలి. ఈ ఘటనలపై గవర్నర్ కలిసి ఫిర్యాదు చేస్తాం. బాధితుల ఇళ్లకు వెళ్లి పరామర్శిస్తామని దేవినేని తెలిపారు.

### పోలీసుల తీరు దారుణం: శ్రీకృష్ణ దేవరాయలు

ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందనే ఆశాభావంతో జనం భారీగా ఓట్లు వేసి పోలింగ్ శాతాన్ని పెంచారు. కాని అభివృద్ధితోపాటు వ్యవస్థలను కూడా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఏపీలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరంగా ఉంది. రాష్ట్రంలో 14 నియోజక వర్గాలు సమస్యాత్మక నియోజకవర్గాలని ముందే గుర్తించారు. అందులో నాలుగు



నియోజకవర్గాలు పల్నాడులో ఉన్నాయి. గత ఐదేళ్లుగా పేరుకు డీజీపీ పదవిలో ఉన్నా, పోలీసు బాస్ విధి నిర్వహణ మెత్తం వైసీపీ సలహాదారులే చేశారు. పైనుండి కింద వరకు పోలీసు వ్యవస్థ కుళ్లిపోయింది. ఎస్పీ ఫోన్ చేసి చెప్పినా కూడా కింద అధికారులు స్పందించడం లేదు. సీఐలు, ఎస్సైలు ఎవరూ పట్టించుకోలేదు. తలలు పగిలినా,రక్తం కారినా నిర్లక్ష్యంగా వ్యవహరిం చారు. సలహాదారులతో వ్యవస్థలను నడిపితే ఏ విధంగా ఉంటుందనేందుకు ఈ విధ్వంసమే నిదర్శనం. గురజాల నియోజక వర్గం మాదెన్నపాడులో వ్యక్తిని దారుణంగా చంపారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించాలి. దాడులను ఉక్కుపాదంతో అణిచివేయాలి. టీడీపీ నేతలు సమన్వయం పాటించి, విధ్వంసానికి దూరంగా ఉండాలని హితవు పలికారు.

## గర్భిణిపై వైసీపీ మూకల దాడి అమానుషం - మండిపడ్డ లోకేష్



అమరావతి(చైతన్యరథం): తిరుపతి జిల్లా పెళ్లకూరుమిట్టకు చెందిన గర్భిణీ అరుణపై వైసీపీ నేత, నెల్లూరు జిల్లా సహకారబ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అనుచరులు దాడి చేయడంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ రాక్షసుల్ని ఓటమి భయం నరరూప రాక్షసులుగా మార్చేసిందని మండిపడ్డారు. టీడీపీకి ఓటు వేశారనే అనుమానంతో ఉమ్మడి నెల్లూరు జిల్లా పెళ్లకూరులో గర్భిణీపై వైసీపీ మూకలు అమానుషంగా దాడికి పాల్పడ్డారన్నారు. ప్రజాస్వామ్యంలో నచ్చిన పార్టీకి ఓటు వేసే స్వేచ్ఛ కూడా లేకుండా చేసిన వైసీపీ పతనం ఖాయమని చెప్పారు. గర్భిణికి మెరుగైన వైద్యం అందించాలని, నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఈ దాడిపై స్థానిక టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. కడప జిల్లాలో ఉంటున్న బాధితురాలు ఓటేయడం కోసం పుట్టింటికి వచ్చారు. ఈ క్రమంలో టీడీపీకి ఓటేస్తావా అంటూ సత్యనారాయణరెడ్డి అనుచరులు ఆమెపై దాడికి పాల్పడ్డారు. గర్భిణి అని కూడా చూడకుండా ఆమె పొట్టపై కాళ్లతో తన్ని దాడి చేశారు. బాధితురాలిని మెరుగైన చికిత్స కోసం తిరుపతికి పంపించారు.

చైతన్యరథం

# ఎన్నికల్లో ఎన్ఆర్ఐల కృషి అనన్యసామాన్యం





అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు ప్రవాసాంధ్రులు ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి పోలింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం కావడం అనన్యసామాన్యమని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అభినందించారు. మేము సైతం అంటూ వివిధ దేశాల్లో స్థిరపడ్డ ఎన్ఆర్ఐలు ఏపీకి చేరుకుని దాదాపు నెల రోజులుగా ఎన్డీఏ కూటమి గెలుపు కోసం పనిచేయడం శ్లాఘనీయమని, వారి సేవలు ఎనలేనివని కొనియాడారు. మంగళవారం సాయంత్రం టీడీపీ జాతీయ కార్యాలయంలో ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరి రవి, గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఆర్ఐ గ్రాట్యుటీ డిన్నర్ కార్యక్రమంలో అధినేత చంద్రబాబునాయుడు జూమ్‌కాల్ ద్వారా పాల్గొని ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా...ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పలువురు ఎన్ఆర్ఐలు ఆసక్తి చూపించారు. వెంకట్ కోదూరి, మాలేపాటి సురేష్, తదితరులు ఎన్నికల వేళ తాము నిర్వహించిన విధులు, పోలింగ్ సరళిని చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా అధినేత చంద్రబాబు మాట్లాడుతూ... ఓటుహక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు.. ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని, అలా ఏపీలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం కోసం దేశవిదేశాల్లోని ఎన్ఆర్ఐలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడం అభినందనీయమన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక పాలసీ

- సప్తసముద్రాలు దాటొచ్చి పోలింగ్‌లో పాల్గొన్న వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఎన్ఆర్ఐ టీడీపీ నేతలకు చంద్రబాబు కితాబు
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ఎన్ఆర్ఐ గ్రాట్యుటీ డిన్నర్ కార్యక్రమం
- జూమ్ కాల్ ద్వారా పాల్గొని ఎన్ఆర్ఐల సేవలను కొనియాడిన టీడీపీ అధినేత

తీసుకొచ్చి ఎన్ఆర్ఐల సమస్యల కోసం పనిచేస్తామన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎన్ఆర్ఐల సంక్షేమంపై దృష్టిపెట్టకపోవడంతో వారిద్వారా రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు ఆగిపోయాయని, గల్ఫ్ దేశాల్లోని ఎన్ఆర్ఐలు ప్రమాదం బారినపడితే రూ.లక్ష, ప్రమాదవశాత్తూ చనిపోతే రూ.10 లక్షలు, అక్కడ వారికి ఏదైనా న్యాయ సమస్యలు తలెత్తితే రూ.50 వేల వరకు అందేలా నాడు టీడీపీ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని చంద్రబాబు గుర్తు చేశారు. ఏపీ ఎన్ఆర్టీ విభాగం కింద టీడీపీ హయాంలో ఇమ్మిగ్రేషన్, ఇతర సమస్యలతో ఇబ్బంది పడేవారిని స్వదేశాలకు తరలించడంతోపాటు దుబాయ్ తదితర గల్ఫ్ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ ఇప్పించేందుకు తమ ప్రభుత్వం రెండు శిక్షణ కేంద్రాలు నిర్వహించిందన్నారు. మన రాష్ట్రం నుంచి ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే వారికి మంచి వేతనం లభించేలా, వారికి శిక్షణ అందించేలా సదరు కేంద్రాలను నడిపామన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వం ఎన్ఆర్ఐల కోసం చేపట్టిన కార్యక్రమాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్ఆర్ఐల సంక్షేమం కోసం కృషి చేస్తామని, నేరుగా తనను కలిసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏపీ భవిష్యత్తు కోసమే తాము కుటుంబ సభ్యులతో సహా స్వచ్ఛందంగా తరలివచ్చి ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నామని, స్వయంగా ఓటు వేయడం సంతోషంగా ఉందని పలువురు ఎన్ఆర్ఐలు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, కూటమి గెలుపు ఏపీకి మలుపు కాబోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యాలయ కార్యనిర్వాహక కార్యదర్శి పి.అశోక్‌బాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరాం ప్రసాద్, గన్నవరం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, పెనమలూరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బోడె ప్రసాద్, గుంటూరు మిర్చియార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, మహిళా కమిషన్ మాజీ చైరపర్సన్ నన్నపనేని రాజకుమారి, అమెరికా ఎన్ఆర్ఐ టీడీపీ కోఆర్డినేటర్ కోమటి జయరామ్, మల్లిక్ మేదరమెట్ల, అరవింద్ వేమూరు, చప్పిడి రాజశేఖర్‌లతో పాటు సుమారు 500 మంది ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి వీవర్స్ సొసైటీని బలోపేతం చేసేందుకు, వారి అమ్మకాలను ప్రోత్సహించేలా టీడీపీ కేంద్ర కార్యాలయంలో పనిచేసే హౌస్ కీపింగ్,ఆఫీస్ బాయ్స్, సెక్యూరిటీ సిబ్బందికి రూ.2 వేలు విలువ చేసే గిఫ్ట్ చెక్స్‌ను ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు అందజేశారు.



# సజ్జల మాటల్లో ఓటమి భయం, నిస్పృహ

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఎద్దేవా**



అమరావతి (చైతన్యరథం): ఓడిపోతున్నామనే భయం, నిరాశ, నిస్పృహలు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాటల్లో స్పష్టంగా కనబడ్డాయని టీడీపీ సీనియర్ నాయకుడు ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. దాడులకు ప్రేరేపించి, దాడులు చేయిస్తున్నది వైసీపీ నేతలే. కానీ నిందలు మాత్రం ప్రతిపక్షాల మీద మోపుతున్నారు. కుట్రలు కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్ తాడేపల్లి ప్యాలెస్ అయితే, దానికి బ్రాండ్ అంబాసిడర్ సజ్జల రామకృష్ణారెడ్డి. పోలింగ్‌లో వ్యక్తమయిన ప్రజా వ్యతిరేకతను తట్టుకోలేక వైసీపీ నాయకులు దాడులు ప్రారంభించారు. ఈవీఎంలను ధ్వంసం చేశారు. వైసీపీ నేతలు, గూండాలు హింసకు పాల్పడితే, కొందరు పోలీసులు వారికి కొమ్ముకాశారు. ఇన్ని దౌర్జన్యాలు చేసి ఆ నిందను ఈసీ పై మోపటంలో అర్థం లేదు. సజ్జల రామకృష్ణారెడ్డి కల్లబొల్లి మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. మీ భవిష్యత్తును ఈ నెల13నే ప్రజలు రాసేశారు. జగన్ రెడ్డి లండన్‌కి పారిపోతున్నాడు. మరి సజ్జల రెడ్డి ఎక్కడికి పారిపోతున్నాడు అనేదే ప్రజల సందేహం. ఇందుకు సమాధానం ఉంటే ప్రెస్ మీట్ పెట్టి చెప్పు. జూన్ 4 తర్వాత వైసీపీ గుండాలు మాయమవ్వడం ఖాయమని ధూళిపాళ్ల అన్నారు.

# రాక్షసమూక అరాచకాన్ని అరికట్టాలి

- ఈసీ జోక్యం చేసుకోవాలి
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్



అమరావతి: ఓటమి తప్పదని తెలిసి రాష్ట్రంలో అరాచకం, విధ్వంసానికి, జగన్‌రెడ్డి తెరలేపారని. రక్తపాతానికి తెగబడ్డారని టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని హింసాకాండను అడ్డుకుని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. పలుప్రాంతాల్లో టీడీపీ అభ్యర్థులు, కార్యకర్తలపై వైసీపీ నేతలు మారణాయుధాలతో దాడులు చేశారని. ఓటింగ్ శాతాన్ని తగ్గించేందుకు కుట్రపన్నారన్నారు. అయితే ఈ కుట్రను వమ్ము చేసేలా ప్రజలు భారీగా పోలింగ్‌లో పాల్గొనటం హర్షణీయమన్నారు. దీన్ని జీర్ణించుకోలేక వైసీపీ నేతలు.. టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారని ధ్వజమెత్తారు. చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నానిని చంపేందుకు ప్రయత్నించారన్నారు. పట్టపగలే ఈ దాడి జరిగినా పోలీసులు చోద్యం చూశారన్నారు. పైపెచ్చు వైసీపీ మూకల దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలపై, మీడియా వారిపై పోలీసులు లాఠీచార్జి చేయడం దుర్మార్గమన్నారు. ఓ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కొంతమంది మీడియా ప్రతినిధులపై కావాలని దాడి చేశాడన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు మోహిత్ రెడ్డిలే ఈ దాడికి సూత్రధారులన్నారు. పులివర్తి నానిపై దాడికి పాల్పడిన వారు వీడియోల్లో చాలా స్పష్టంగా కనిపిస్తున్నా పోలీసులు అరెస్ట్ చేయడం లేదన్నారు. వైసీపీ నాయకులతో కొంతమంది పోలీసు అధికారులు కుమ్మక్కై పులివర్తి నాని స్ట్రాంగ్ రూమ్‌కి వస్తున్న సమయాన్ని వారికి చేరవేశారన్నారు. తాడిపత్రిలో వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాచర్లలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి యథేచ్ఛగా హింసకు పాల్పడుతున్నా పోలీసులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. నాగార్జున యూనివర్శిటీలో ఉన్న స్ట్రాంగ్ రూము వద్ద ఈనెల 14 సిద్ధం పాటలు పెట్టుకుని సీఎం భద్రతా సిబ్బందితో పాటు పలువు అధికారులు, వైసీపీ నేతలు కలిసి సంబరాలు చేసుకున్నారన్నారు. వైసీపీకి కొమ్ముకాస్తున్న ఇలాంటి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని. స్ట్రాంగ్ రూముల్లో ఉన్న బ్యాలెట్ బాక్సులకు పటిష్టమైన భద్రత కల్పించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని రమేష్ డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో రాబోయేది ఎన్డీయే ప్రభుత్వమే

**- అధికార పార్టీకి ఊడిగం చేస్తున్న పోలీసులు**

**- కూటమి ప్రభుత్వంలో చర్యలు తప్పవని హెచ్చరించిన బీద రవిచంద్రయాదవ్**



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో రాబోయేది ఎన్డీయే కూటమి ప్రభుత్వమేనని, దేశంలోని అన్ని సర్వేలు కూటమికి అనుకూలమనే సంకేతాలు రావడం హర్షణీయమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ఫలితాల్లో కూటమికి 130కిపైగా సీట్లు రాబోతున్నాయని స్పష్టం చేశారు. బుధవారం నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కొంతమంది అధికారుల తీరు ఇంకా మారలేదని, అధికారులమనే విషయం మరిచిపోయి వైసీపీ నాయకులకు ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. ఓటమి భయంతో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలు బరితెగించి ప్రవర్తిస్తున్నా పోలీసులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. నెల్లూరు జిల్లాలో 80 శాతం పోలింగ్ జరిగిందని, వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఉప్పెనలా తరలి వచ్చిన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక కూడా కొంతమంది అధికారులు వైసీపీ నేతలకు అనుకూలంగా పనిచేస్తున్నారని, చంద్రగిరి స్ట్రాంగ్ రూమ్ దగ్గర వైసీపీ కార్యకర్తలు బీభత్సం సృష్టించే ప్రయత్నం చేసినా వైసీపీ గుండాలను పోలీసులు ఎందుకు అడ్డుకోలేకపోయారని ప్రశ్నించారు. బాధ్యత గల ఎస్పీ హోదాలో రక్షణ కల్పించాల్సిన అధికారి అదొక చిన్న సంఘటన అని చెబుతూ చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. గూడూరులోని పోలింగ్ బూత్‌లో అభ్యర్థి మేరిగ మురళి, వైసీపీ నేత నరేంద్ర రెడ్డిల సూచనతో ఎస్సై రామచంద్రారెడ్డి అనే నాయకుడిని కొట్టడమే కాక తిరిగి వైసీపీ వారికి అప్పగించడం హేయమైన చర్య అని, టీడీపీ నేత పాశం సునీల్ కుమార్ పై వైసీపీ కార్యకర్తలు దాడికి పాల్పడితే కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. ఎస్ఐ అంజిరెడ్డి, సీఐ వేణుగోపాల్ రెడ్డి, డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి పోలీస్ యూనిఫాం వేసుకున్న వైసీపీ కార్యకర్తలని, చింతవరంలో టీడీపీ కాపు నేత గోపాల్‌పై దాడి జరిగిందన్నారు. ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ ను పలుచోట్ల ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా రౌడీలతో బెదిరించారని అన్నారు. అల్లూరు మండలం, బీరంగుంట పంచాయతీ టీడీపీ నాయకులు తిరుమల శెట్టి శ్రీనివాసులుపై వైసీపీ రౌడీలు దాడి చేస్తే 324 కేసుతో సరిపెట్టి చేతులు దులుపుకున్నారు. వైసీపీ నేతల కనుసన్నల్లో పోలీసులు మెలిగారు. ఇలా అధికారులు ఇంకా వైసీపీ నేతలు చెప్పినట్లు నడుచుకోవడం దారుణమన్నారు. వైసీపీ పాలనతో విసిగిపోయి, చంద్రబాబు నాయకత్వం ఈ రాష్ట్రానికి అవసరమని భావించి యువత, మహిళలు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ అజీజ్, చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, జెడ్. శివప్రసాద్, రూప్ కుమార్ యాదవ్, ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, జన్ని రమణయ్య, కాకర్ల వెంకట్, రవీంద్ర బాబు, హరికృష్ణ, ఆక్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

## హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న చెవిరెడ్డిభాస్కర్ రెడ్డి

**- చూస్తూ ఊరుకోమని హెచ్చరించిన రవినాయుడు**

**- ఆధ్యాత్మికమైన తిరుపతి నగరాన్ని భ్రష్టుపట్టిస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి**



**చంద్రగిరి (చైతన్యరథం):** చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గంలో హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, ఇటువంటి దాడులకు భయపడేది లేదని... హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తే చూస్తూ ఊరుకోమని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు హెచ్చరించారు. బుధవారం తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవినాయుడు మాట్లాడుతూ... పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలిచేందుకు వెళ్లిన టీడీపీ నేత పులివర్తి నానిపై వైసీపీ కార్యకర్తలు హత్యకు తెగబడటం దారుణమని, పక్కా ప్లాన్ తోనే వైసీపీ నాయకులు పులివర్తినానిపై దాడికి తెగబడ్డారని అన్నారు. చంద్రగిరిలో వైసీపీ నాయకులు ఊహించినట్లుగానే టీడీపీ అధికారంలోకి రాబోతుందని, ఆ అక్కసుతోనే పులివర్తి నానిపై దాడికి పాల్పడ్డారని రవినాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, అలాంటిది ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వర్గం దాడులకు పాల్పడుతూ రణరంగం సృష్టించడం దారుణమన్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని చెవిరెడ్డి గంజాయి హబ్‌గా మార్చేశారని, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని వైసీపీ నాయకులు భ్రష్టుపట్టిస్తున్నారని, తిరుపతి నగరాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం మరో బీహార్ లా మారిందని రవినాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. పులివర్తి నానిపై జరిగిన దాడిలో సైతం గంజాయి బ్యాచ్ ఉందని, ఈ విషయంపై తాము ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈవీఎం మిషన్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని కోరారు.

జూన్ 4 తరువాత వైసీపీ నేతల ఆగడాలు సాగవని, హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న వారికి తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఉన్నత విలువలు కలిగిన జర్నలిస్టులపై భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శలు అర్థరహితం అంధ్రజ్యోతి రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ ఉమామహేశ్వరరావు, అంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ నరేంద్రపై భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు చేయడం సిగ్గుచేటు అని రవినాయుడు వ్యాఖ్యానించారు. టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డికి తన కొడుకు అభినయ్‌రెడ్డి ఓటమి కళ్ళముందు కనిపిస్తుండడంతో ఆంధ్రజ్యోతి రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ ఉమామహేశ్వరరావు, అంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ నరేందర్‌పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. నిజాయితీ గలిగిన నిబద్ధతతో పనిచేస్తున్న విలేకరుల పట్ల భూమన అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. తిరుపతిలో భూమన కుటుంబ అవినీతి గురించి చిన్నపిల్లోడిని అడిగిన చెబుతారని, మీ అవినీతిపై వార్తలు రాస్తున్న వారిపై దాడులకు పాల్పడేలా మాట్లాడటం సరికాదన్నారు. జర్నలిస్ట్ లకు టీడీపీ అండగా ఉంటుందని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే భూమన అవినితిపై విచారణ జరుపుతామని రవినాయుడు వెల్లడించారు.

## ఓడిపోతామని అక్కస్సుతోనే టీడీపీ నేతలపై వైసీపీ దాడులు

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు**



జంగారెడ్డి గూడెం (చైతన్యరథం): ఓడిపోతామనే అక్కస్సుతోనే టీడీపీ నేతలపై వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు వ్యాఖ్యానించారు. మే 13వ తేదిన జరిగిన ఎన్నికల్లో ఎన్నడూ లేనివిధంగా 81.86 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషమన్నారు. ఇది ఎన్డీయే కూటమి గెలుపుకు నాంధి కాబోతుందన్నారు. ఏపీ నుంచి అరాచక పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓట్లు వేశారని, దీంతో ఓటింగ్ శాతం భారీగా పెరిగిందన్నారు. బుధవారం జంగారెడ్డిగూడెంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్యామ్ మాట్లాడుతూ... జూన్ 4న వెలువడే ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి భారీ విజయాన్ని అందుకోబో తుందన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వైసీపీ అన్ని అడ్డదారులను తొక్కిందని, చివరికి గత జనవరి, ఫిబ్రవరి నెలల్లో బటన్ నొక్కి నిధులను ఎన్నికలకు ఒకరోజు ముందుగా లబ్ధిదారుల ఖాతాల్లో వేసేందుకు ప్రయత్నించిందన్నారు. ఈసీ, కోర్టు తీర్పులతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం... ఎన్నికల అయిపోయి రెండు రోజులు గడుస్తున్నా లబ్ధిదారుల ఖాతాల్లోకి ఎందుకు నిధులు జమ చేయలేదని ప్రశ్నించారు. వాస్తవానికి జనవరి 23న ఆసరా, ఫిబ్రవరి 28 కళ్యాణమస్తు, మార్చి 1 విద్యా దీవెన, మార్చి 6న పెట్టుబడి రాయితీ, మార్చి 7న చేయూత, మార్చి 14న ఈబీసీ నేస్తం డబ్బులకు సంబంధించి బటన్ నొక్కారని, కానీ అప్పుడు అకౌంట్లలో జమ చేయకుండా ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఎత్తుగడతో ఒక్కరోజు ముందు నొక్కాలని ప్రయత్నించి విఫలమయ్యారని అన్నారు. ఎన్నికల్లో ఓటమి పాలుకా బోతున్నామని తెలుసుకున్న జగన్ రెడ్డి... అప్పులు తీసుకొచ్చి మరి తన అనుయాయులుకు, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ... చింతలపూడి నియోజకవర్గంలో మునిపెన్నాడులేని విధంగా అత్యధిక పోలింగ్ శాతం నమోదయిందని, అదేవిధంగా ఏలూరు జిల్లాలో కూడా అత్యధిక శాతం పోలింగ్ నమోదు కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఏకపక్షంగా తీర్పునిచ్చారని, ఈ విషయం జూన్ 4వ తేదీన వైసీపీ వాళ్లకి అర్థమౌతుందన్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో పార్టీ శ్రేయస్సు కోసం పనిచేసిన తెలుగుదేశం పార్టీ మండల స్థాయి, వార్డు స్థాయి నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వరి మండల రైతు అధ్యక్షుడు ఎలుకే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అంతా ప్రశాంతంగా ఉండాలి

**- ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలి.. ఆ తర్వాత అంతా కలిసి ఉండాలి**

**- రాప్తాడు నియోజకవర్గ నాయకులకు మాజీ మంత్రి పరిటాల సునీత సూచన**

**రాప్తాడు (చైతన్యరథం):** రాప్తాడు నియోజకవర్గంలో ఈసారి ఎంత మెజారిటీ వస్తుంది. ఏ ఏ మండలాల్లో ఎన్ని ఓట్లు మనకు అను కూలంగా పడ్డాయి. ఇలాంటి అనేక అంశాలను మాజీ మంత్రి పరిటాల సునీత ఆరా తీశారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన నాయకులతో ఆమె సమావేశమ య్యారు. ఎన్నికలు ఎలా జరిగాయి. మీ గ్రామాల్లో ఏమైనా సమ స్యలు ఎదురయ్యాయా.. అన్న అంశాల గురించి అడిగి తెలుసు కున్నారు. కొన్నిచోట్ల వైసిపి నాయకులనుంచి ఎదురైన ఇబ్బం దులను నాయకులు వివరించారు. ప్రతి గ్రామంలోనూ ఖచ్చితంగా మనకి మెజారిటీ వస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కచ్చితంగా ఈసారి ఎన్నికల్లో గెలవబోతున్నామని.. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మనం గ్రామాల వారిగా ఏమేమి హామీలు ఇచ్చా మో.. అవన్నీ కచ్చితంగా నెరవేరుస్తామని అన్నారు. గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని ఆమె సూచిం చారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని ఆ తర్వాత అంత కలిసి మెలిసి ఉండాలన్నారు. గ్రామాల్లో రెచ్చగొట్టే వారు ఉంటా రని.. అలాంటి వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.



# రికార్డు స్థాయిలో విజయం సాధించబోతున్న నారా లోకేష్

- గెలుపు కోసం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆహర్నిశలు శ్రమించారు
- నారా లోకేష్ విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రజలు నారా లోకేష్‌కు ఓట్లు వేశారు



మంగళగిరి (చైతన్యరథం): నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన నారా లోకేష్ మంగళగిరి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయి మేజార్టీతో విజయం సాధించబోతున్నారని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య స్పష్టం చేశారు. బుధవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నందం అబద్దయ్య మాట్లాడుతూ కులమతాలకు, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ ప్రజలు నారా లోకేష్‌కు ఓట్లు వేశారని అన్నారు. నారా లోకేష్ విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు, సిబ్బంది, పోలీసులు, జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. నారా లోకేష్ గెలుపు కోసం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆహర్నిశలు శ్రమించారన్నారు. రాత్రి, పగలు శక్తి వంచనలేకుండా కష్టపడ్డారని, అన్ని వార్డులు, గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు నారా లోకేష్‌కు ఆదరణ చూపారన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. గతంలో ఎప్పుడు ఓటు వేయని వారు, కొత్తగా ఓటు వచ్చిన వారు కూడా చంద్రబాబు నాయుడును సీఎం చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. మంగళగిరిలో మొట్ట మొదటిసారి 85.74 శాతం పోలింగ్ నమోదు కావడం సంతోషించదగ్గ విషయమన్నారు. అందరి ఆదరణ ఆశీస్సులతో త్వరలోనే కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో నారా లోకేష్, పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఓటు వేసేందుకు రాష్ట్రం నుంచే గాక తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, ఒడిస్సా తదితర రాష్ట్రాలు, విదేశాల నుంచి ఎంతో మంది స్వచ్ఛందంగా తరలి వచ్చారని, అర్ధరాత్రి వరకూ ఓటింగ్ జరగడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ అన్ని రకాలుగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని ధ్వజమెత్తారు. నారా లోకేష్ నియోజకవర్గాన్ని ఒక రోల్ మోడల్‌గా అభివృద్ధి చేస్తారని చెప్పారు.

రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనను అంతమొందించి ప్రజా సంక్షేమ పాలన కోసం పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు ప్రభంజనంలా తరలివచ్చి కూటమికి ఓటు వేశారన్నారు. జగన్ ఐదేళ్లలో మేనిఫేస్టోలో ఇచ్చిన హామీలను అరకొర అమలు చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుందని అన్నారు. చంద్రబాబునాయుడు సీఎం అయితేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్న నమ్మకంతో ప్రజలు ఓటు వేశారన్నారు. కూటమి అధికారంలోకి వస్తే అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జనసేన ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు మాట్లాడుతూ... వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ఓటర్లు అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటును వినియోగించుకోవడం హర్షణీయమన్నారు. నారా లోకేష్ 29 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. నారా లోకేష్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తారన్నారు. కూటమి మేనిఫెస్టో పథకాలను పార్టీలకతీతంగా ప్రజలకు అందించేందుకు నారా లోకేష్ కృషి చేస్తారన్నారు. నారా లోకేష్ విజయానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసినట్లు తెలిపారు.

## తాడిపత్రి మారణహోమానికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే !

- దేవినేని ఉమామహేశ్వరరావు హెచ్చరిక



మైలవరం (చైతన్యరథం): ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు 'ఎక్స్' (ట్విటర్) వేదికగా మరోసారి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎన్నికల తర్వాత నెల కొన్న ఆందోళనకర పరిస్థితులకు వైసీపీనే కారణమన్నారు. తాడిపత్రిలో వైసీపీ చేసిన మారణహోమానికి తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. తక్షణమే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసారి ఎన్నికల్లో టీడీపీ వైపు ప్రజలు నిలబడ్డారని పేర్కొన్నారు. జూన్ 4న కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఫ్యాక్షన్ పోకడలని పెంచి పోషిస్తున్న వైఎస్ జగన్ కోరలు పీకి జనం బ్యాలెట్ బాక్స్‌లో పెట్టారన్నారు.

## పులివర్తి నానిని పరామర్శించిన యస్.సి.వి నాయుడు



శ్రీకాళహస్తి (చైతన్యరథం) : వైసీపీ నాయకుల దాడిలో గాయపడి, విశ్రాంతి తీసుకుంటున్న చంద్రగిరి నియోజకవర్గం టిడిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని, శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు, ప్రస్తుత టిడిపి పార్టీ శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల ఇంచార్జ్ యస్. సి. వి నాయుడు తిరుపతిలోని పులివర్తి నాని నివాసంలో ఆయనను కలిసి పరామర్శించారు.అనంతరం పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డిని కలిసి ధైర్యం చెప్పారు.

యస్. సి. వి నాయుడుతో పాటు స్కిట్ కళాశాల మాజీ ఛైర్మన్ గురు దశరదన్, తాళ్లపాక దాము, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ కన్నయ్య నాయుడు, కొబతనేరి సర్పంచ్ బాలాజీ నాయుడు, ఆలత్తూరు ఎక్స్ సర్పంచ్ చెంచు రామా నాయుడు, తదితరులు పరామర్శించారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని హోమం

- శ్రీ విజయ దుర్గా గణపతి కార్యసిద్ధి హోమం నిర్వహించిన కలిశెట్టి దంపతులు



చీపురుపల్లి (చైతన్యరథం): నియోజకవర్గంలో గల గరివిడి మండలంలోని కొండదాడి గ్రామం విజయ దుర్గా దేవస్థానం నిర్వాహకులు పచ్చమట్ల సాయిరాజు ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, కూటమి పార్టీల అభ్యర్థులు అఖండ మెజారిటీతో విజయం సాధించాలని మే 5వ తేది నుండి 15 వరకు శ్రీ విజయ దుర్గా గణపతి కార్య సిద్ధి హోమం నిర్వహించారు.. చివరి రోజున ఎన్డీఏ కూటమి విజయ నగరం లోక్ సభ అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడు కుటుంబ సమేతంగా హెూమంలో పాల్గొని కార్యసిద్ధి హెూమాన్ని సంపూర్ణం చేసారు.. ఈ సందర్భంగా కూటమి పార్టీల అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త, మాజీ ఇంచార్జ్ కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటమికి భయపడే వైసీపీ గూండాల దాడులు

- గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు
- రంగన్నగూడెంలో రాష్ట్ర టీడీపీ నేత ఆళ్లను పరామర్శించిన చలమల శెట్టి



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గంలో ఓటమికి భయపడే వైసీపీ శ్రేణులు దాడులు దిగుతున్నారని గన్నవరం నియోజకవర్గం జనసేన సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు అన్నారు. పోలింగ్ సందర్భంగా కొత్త మల్లవల్లిలో జరిగిన దాడికి గురైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావును పలువురు నాయకులు పరామర్శించారు. బుధవారం ఉదయం చలమలశెట్టి రమేష్ బాబు, కృష్ణాజిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు చిట్నేని వెంకట శివరామకృష్ణారావు, కోడూరుపాడు మాజీ సర్పంచ్ అర్వేపల్లి సూరిబాబు, పలువురు టీడీపీ, జనసేన నాయకులు రంగన్నగూడెంలోని ఆళ్ళ నివాసంలో గోపాల కృష్ణని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా చలమల శెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గం నుంచి జనసేన, బీజేపీ మద్దతుతో పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, దీనిని ఓర్వలేకే పోలింగ్ సందర్భంగా గ్రామాలలో వైసీపీ గూండాలు దాడులకు పాల్పడ్డారని, కొత్త మల్లవల్లి గ్రామంలో ఎన్నికల ఏజెంట్ గా ఓటింగ్ సరళిని పరిశీలించటానికి వెళ్లిన రాష్ట్ర టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు పై భౌతిక దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## అధైర్యపడొద్దు... అండగా ఉంటా..!

- గాయపడిన కార్యకర్తలను పరామర్శించిన లావు



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ హింసా రాజకీయాలకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని, అండగా తాను ఉంటానని నరసరావుపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులు వ్యాఖ్యానించారు. ఎన్నికల వేళ జరిగిన దాడిలో గాయపడి గుంటూరులోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను బుధవారం కృష్ణదేవరాయులు పరామర్శించారు. ఓటమి భయంతోనే వైసీపీ నాయకులు దాడులకు తెగబడ్డారని, ఎన్ని కుట్రలు చేసిన ఎన్నికల వేళ కార్యకర్తలు వైసీపీ మూకలు దీటుగా జవాబు ఇచ్చారని అన్నారు. అరాచక పాలన అంతానికి మరో 20 రోజులు మాత్రమే సమయం ఉందని, ఇప్పటికే ఈవీఎంలలో ప్రజలు తమ తీర్పును నిక్షిప్తం చేశారని అన్నారు. జూన్ 4న వెలువడే ఫలితాల్లో వైసీపీ కనుమరుగు కావడం ఖాయమన్నారు. వైసీపీ ఎంత రెచ్చగొట్టినా, తీవ్ర దాడులకు పాల్పడినా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా ప్రతిఘటించారని, ఓటమి భయంతోనే అధికారపార్టీ ఇంతటి విధ్వంసానికి తెగబడిందన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అరాచక శక్తులను చెక్ పెడతామని, ఎన్నికల వేళ టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జంగా కృష్ణమూర్తి, మన్నవ సుబ్బారావు, ధారు నాయక్, కనపర్తి శ్రీనివాసరావు, మద్దిరాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.